ASBL
మహా సిటీ
The Global Digital Telugu News Paper for NRI's
# నమస్తే NRI .నెట్
జూలై, 2025 సంపుటి 15 , సంచిక 2
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc
ASBL




ASBL LANDMARK
THE GREAT
UPGRADE
6.6 Sprawling Acres
G+19 & 20 Floors
3, 3.5, 4 BHKs
CLUBHOUSE
to House is your NEW and improved LIFESTYLE
Designed to give you more amenities per flat, with 35+ Amenities to cater to your every want. Including - Temple and Cultural Workshop, Party Halls and a Panchatantra Kids play area and many more...
0 ZERO BURDEN OFFER!
Where we reimburse your monthly Home Loan interest!
₹2.4 Cr ONWARDS
Scan this QR to enjoy the great upgrade!
*T&C Apply
asbl.in/landmark
080 452 48944
TG RERA: P02200008770
Building Permit No: 2527/GHMC/KPL/2024-BP
A project by Kleitos Ventures Pvt Ltd (A subsidiary of Ashoka Builders India Pvt Ltd)

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

జూలై, 2025 సంపుటి 15 , సంచిక 2


www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc







మోదీ విదేశీ పర్యటన విజయవంతం 4వ పేజీలో...




వైభవంగా 24వ తానా మహాసభలు మిన్నంటిన ఆటలు,పాటలు, కార్యక్రమాలు 10వ పేజీలో...



ఆటలు...పాటలు, కార్యక్రమాలతో వైభవంగా సాగిన నాట్స్ సంబరాలు... 15 పేజీలో...



24న హరి హర వీరమల్లు 17వ పేజీలో...




గేట్ వే హబ్‌గా అమరావతి 8వ పేజీలో...



వైభవంగా టిటిఏ అట్లాంటా చాప్టర్ బోనాల పండుగ 16వ పేజీలో...

# మోదీ విదేశీ పర్యటన విజయవంతం

**భారత ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు విదేశీ పర్యటనను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లో పర్యటించారు. గ్లోబల్ సౌత్ దేశాలతో సంబంధాలు బలోపేతం చేసుకోవడం, వాణిజ్యం, రక్షణ, ఉగ్రవాద నిరోధక చర్యలపై దృష్టి సారించేందుకు ప్రధాని ఈ పర్యటన చేశారు. మూడు దశాబ్దాల తర్వాత పశ్చిమాసియాలో భారత ప్రధాని తొలి పర్యటన ఇదే కావడం విశేషం.**









ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన ఐదు దేశాల పర్యటనలో భాగంగా ట్రినిడాడ్ అండ్ టొబాగోకి వెళ్లారు. అక్కడి ప్రధాని కమ్లా ప్రసాద్ బిసెస్సార్ చేసిన ఓ అపూర్వ ఆత్మీయ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. పీఎం కమ్లా.. మోదీ స్వయంగా రాసిన ఓ గుజరాతీ కవితను చదివి వినిపించడంతో అక్కడి వారంతా ఆశ్చర్యానికి, ఆనందానికి లోనయ్యారు. ఈ ఘటన ఇరు దేశాల మధ్య ఉన్న సాంస్కృతిక బంధాన్ని, ముఖ్యంగా భారతీయ మూలాల బంధాన్ని మరింత బలోపేతం చేసింది. పీఎం మోదీ రాసిన 'ఆంఖ్ ఆ ధన్య ఛే' (ఆ కళ్లు ధన్యమైనవి) అనే కవితను ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రధాని కమ్లా ప్రసాద్ బిసెస్సార్ చదివారు. గుజరాతీ భాషలో మోదీ రాసిన పుస్తకంలోని కవితను ఆమె ప్రస్తావించారు. ఈ కవితలో.. కష్ట సమయాల్లో అండగా నిలబడిన వారిని గుర్తుంచుకోవడం, వారి జ్ఞాపకాలు మన ప్రయాణంలో భాగం కావడం వంటి లోతైన భావాలు ఉన్నాయి. దానిని ట్రినిడాడ్ ప్రధాని వినిపించడం అక్కడున్న వారిని ఆశ్చర్య పరిచింది. ఇక ఈ దేశంలో భారత సంతతికి చెందిన ప్రజలు 40 శాతం మంది ఉన్నారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు ఇప్పటికీ వారి ఆహారం, సంగీతం, భాషల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. మోదీ రాసిన ఒక పుస్తకం నుంచి ఈ కవితను పీఎం కమ్లా ఉటంకించారు. ఇది కేవలం ఒక కవితా పఠనం మాత్రమే కాదు, ఇద్దరు దేశాధినేతల మధ్య ఏర్పడిన ఒక ప్రత్యేక అనుబంధానికి, సాంస్కృతిక అవగాహనకు ప్రతీకగా నిలిచింది. ఇది మాత్రమే కాకుండా.. సొహరీ ఆకుపై ఆహారం వడ్డించారు. ఇది ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రజలకు.. ముఖ్యంగా భారతీయ మూలాలు కలిగిన వారికి గొప్ప సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఇక్కడ పండుగలు, ఇతర ప్రత్యేక కార్యక్రమాల సమయంలో తరచుగా ఈ ఆకుపై ఆహారాన్ని వడ్డిస్తారు.


మరోవైపు ట్రినిడాడ్ అండ్ టొబాగో జనాభాలో సుమారు 40 శాతం మంది భారతీయ మూలాలు ఉన్న వారే కావడం గమనార్హం. దాదాపు 5.56 లక్షల మంది భారతీయ మూలాలు ఉన్న ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారు. పీఎం కమ్లా పెర్సాద్ బిసెస్సార్ స్వయంగా భారతీయ మూలాలు ఉన్న నాయకురాలు. ఆమె పూర్వీకులు బీహార్‌లోని బక్సర్ జిల్లాకు చెందినవారు. ఈ విషయాన్ని గుర్తు చేస్తూ.. ప్రధాని మోదీ ఆమెను "బిహార్ కుమార్తె"గా అభివర్ణించారు. ఈ సందర్భంగా మోదీ.. భారత్, ట్రినిడాడ్ అండ్ టొబాగో మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను గుర్తు చేసుకున్నారు. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతమయ్యేలా జరిగిందని చెబుతున్నారు.

విదేశీ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ జులై 5న అర్జెంటీనా చేరుకున్నారు. ఈ సందర్భంగా అర్జెంటీనాలోని ఎజీజా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న మోదీకి ఘన స్వాగతం లభించింది. ట్రినిడాడ్-టొబాగోలో రెండు రోజుల పర్యటనను ముగించుకున్న తర్వాత, ఐదు దేశాల పర్యటనలో భాగంగా మోదీ అర్జెంటీనాకు చేరుకున్నారు. అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలే ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య పలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. మోదీ ప్రధాని అయిన తర్వాత ఇది అర్జెంటీనాకు రెండో పర్యటన. అంతకుముందు, 2018లో జరిగిన జీ20 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి ఆయన అర్జెంటీనా వెళ్లారు. ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా, భారతదేశం-అర్జెంటీనా మధ్య రక్షణ, వ్యవసాయం, ఇంధనం, అణు సహకారం, వాణిజ్యం, పెట్టుబడులపై చర్చలు జరిగాయి. ఈ పర్యటనతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలపడ్డాయని విదేశీ మంత్రిత్వ శాఖ తెలిపింది.

బ్రెజిల్ పర్యటనలో భాగంగా రాజధాని బ్రసీలియా వచ్చినప్పుడు ప్రధాని నరేంద్రమోదీకి అపూర్వ స్వాగతం లభించింది. బ్రెజిల్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఆ దేశ అధ్యక్షుడు లూలా డ సిల్వాతో కలిసి సంయుక్తంగా ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉగ్రవాదంపై ఇండియా, బ్రెజిల్‌లు ఒకేరకంగా ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. ఉగ్రవాదాన్ని, దానికి మద్దతిచ్చే వారిని భారత్, బ్రెజిల్ లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు.






EIPL
Image captured on-site.
HMDA APPROVAL NO.
045100/SKP/R1/U6/HMDA/09042021
RERA NO. :P02400005057
Experience Thoughtful Privacy
Amidst 900+ Families
2.5 & 3 BHK Flats. 25+ Amenities.
Base Price: ₹9200/sq.ft.
Cornerstone
READY-TO-MOVE
VISIT US NOW
+91 91215 55555

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:15 July : 2025 Issue:2

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Manager Advertising
**K Pavan Kumar**
**M Venkat Rao**

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# బ్రిక్స్ కూటమి చక్కని ఉదాహరణ




అంతర్జాతీయ సహకారానికి, ఆదర్శ బహుళ ధ్రువ ప్రపంచానికి బ్రిక్స్ కూటమి చక్కని ఉదాహరణగా, విశ్వసనీయతకు మారుపేరుగా నిలవాలి. రానున్న రోజుల్లో ఇతర ప్రపంచ దేశాలకు అన్ని విషయాల్లోనూ దిశానిర్దేశం చేసే దారిదీపం కావాలి" అని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. "బ్రిక్స్‌పై దక్షిణార్ధ గోళ దేశాలు (గ్లోబల్ సౌత్) ఎన్నో ఆశలు పెట్టుకున్నాయి. వాటిని నెరవేర్చి నమ్మకాన్ని నిలబెట్టుకుందాం. పాలన, అభివృద్ధి, పరస్పర సహకారం తదితరాల్లో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పుదాం" అని సభ్య దేశాల అధినేతలకు పిలుపునిచ్చారు. ఈ విషయంలో సభ్య దేశాలన్నింటితోనూ భుజం భుజం కలిపి ముందుకు సాగేందుకు భారత్ పూర్తిగా కట్టుబడి ఉందని వక్కాణించారు. బ్రెజిల్‌లోని రియో డి జనిరోలో బ్రిక్స్ 17వ శిఖరాగ్ర సదస్సులో సోమవారం రెండో రోజు 'భిన్నత్వానికి దన్ను, ఆర్థిక వ్యవహారాలు, ఏఐ', 'పర్యావరణం, కాప్ 30, ప్రపంచ ఆరోగ్యం' వంటి అంశాలపై జరిగిన సెషన్లలో మోదీ ప్రసంగించారు. బ్రిక్స్ కూటమి బలం దాని భిన్నత్వంలోనే దాగుందని నొక్కిచెప్పారు. కృత్రిమ మేధకు నానాటికీ అపారంగా పెరిగిపోతున్న ప్రాధాన్యాన్ని ప్రస్తావించారు. 'విద్య నుంచి వ్యవసాయం దాకా అన్ని రంగాల్లోనూ ఏఐని భారత్ చురుగ్గా, విస్తృతంగా ఉపయోగిస్తోంది. ఏఐపై నెలకొన్న ఆందోళనలకు సమర్థంగా చెక్ పెట్టాలంటే ఇటు పాలనకు, అటు ఇన్నొవేషన్లకు సమ ప్రాధాన్యమివ్వడమే మార్గం. బాధ్యతాయుతమైన ఏఐ మనందరి లక్ష్యం కావాలి" అని మోదీ సూచించారు. ఏఐ ప్రభావంపై వచ్చే ఏడాది భారత్ నిర్వహించనున్న శిఖరాగ్ర భేటీలో పాల్గొనాల్సిందిగా బ్రిక్స్ సభ్య దేశాలన్నింటినీ ఈ సందర్భంగా ఆహ్వానించారు. కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింతగా పెంపొందించుకునేందుకు వీలుగా బ్రిక్స్ సైన్స్ అండ్ రీసెర్చ్ రిపోజిటరీ (బీఎస్ఆర్ఆర్) ఏర్పాటును ప్రతిపాదించారు. అంతర్జాతీయ స్థాయిలో కీలక ఖనిజాలు సరఫరాకు ఆటంకం లేకుండా చూడటంలో కూటమి కీలకపాత్ర పోషించాలని అభిలైంచారు. ఆ వనరులను ఏ దేశమూ స్వీయ స్వార్థ ప్రయోజనాలను నెరవేర్చుకోవడానికి, ఇతర దేశాలపై ఆయుధంగా వాడకుండా చూడాలన్నారు. 18 రకాల కీలక ఖనిజ వనరులకు నిలయ-ంమైన చైనా ఇటీవల వాటి ఎగుమతులను బాగా తగ్గించడం తెలిసిందే. పరోక్షంగా దాన్ని ఉద్దేశించి మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. చైనా ప్రధాని లీ కియాంగ్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో కీలక పాలన సంస్కరణలకు బ్రిక్స్ బాటలు పరవాలని సూచించారు. ప్రపంచ శాంతిని కాపాడటంలో, విభేదాలను శాంతియుతంగా పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. పర్యావరణ న్యాయం భారత్ దృష్టిలో పవిత్రమైన నైతిక విధి అని మోదీ ఉద్ఘాటించారు. పారిస్ పర్యావరణ ఒప్పంద ప్రతిజ్ఞలను గడువుకు ముందే నెరవేర్చిన తొలి దేశం భారతేనని గుర్తు చేశారు. "భూమి ఆరోగ్యంపైనే ప్రజారోగ్యం ఆధారపడి ఉంది. ఈ విషయంలో సంపన్న దేశాలపై గురుతర బాధ్యత ఉంది"అన్నారు. "బ్రిక్స్ సారథిగా మానవత్వం, పర్యావరణ న్యాయం తదితరాలకు భారత్ పెద్దపీట వేస్తుంది. సమర్థ కూటమిగా బ్రిక్స్‌పనితీరుకే సరికొత్త నిర్వచనమిస్తుంది" అని మోదీ స్పష్టం చేశారు. వచ్చే ఏడాది భారత్ బ్రిక్స్ సారథ్య పగ్గాలు చేపట్టనున్న విషయం తెలిసిందే. ఎలాంటి విపత్తులనైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్నివేళలా సిద్ధంగా ఉండాల్సిన అవసరం చాలా ఉందంటూ కరోనా మహమ్మారిని ప్రధాని ఉటంకించారు. "వైరస్‌లు వీసాలు తీసుకుని రావని కరోనా నిరూపించింది. వాటి పరిష్కారాలు కూడా పాస్‌పోర్టులను చూసి ఎంపిక చేసుకునేవి కావు" అంటూ చమత్కరించారు. వర్ధమాన దేశాలు ఆత్మవిశ్వాసం విషయంలో సంపన్న దేశాలకు ఏ మాత్రమూ తీసిపోవద్దని సూచించారు. బ్రిక్స్ సదస్సు సందర్భంగా పలువురు దేశాధినేతలతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. 10 దేశాలతో కూడిన ఆసియాన్ కూటమితో భారత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై మలేసియా ప్రధాని అన్వర్ బిన్ ఇబ్రహీంతో చర్చించారు. వర్తకం, పెట్టుబడులు, రక్షణ, విద్య, ఆరోగ్యం, పర్యాటకం తదితరాలపై లోతైన సమీక్ష జరిపారు. బొలీవియా అధ్యక్షుడు లూయిస్ ఆల్బర్టో ఆర్స్ కాటకొరా, ఉరుగ్వే అధ్యక్షుడు యమండ్ ఒర్సీతో ద్వైపాక్షిక అంశాలను గురించి మోదీ చర్చలు జరిపారు. యోగాకు ఉరుగ్వేలో నానాటికీ ఆదరణ పెరగుతుండటంపై హర్షం వెలిబుచ్చారు.










# తెలంగాణ ప్రగతికి చేయూతనివ్వండి... కేంద్రమంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా కోటా పెంచాలని, తెలంగాణ అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఆరోగ్య, సంక్షేమ, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన పర్యటనలో పలువురు కేంద్రమంత్రులను కోరారు. మరో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో వేర్వేరుగా వారి అధికారిక నివాసాల్లో భేటీ అయ్యారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏపీ జితేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘు నందన్‌రావు ఆయన వెంట ఉన్నారు. కాగా యూరియా, ఏరో–డిఫెన్స్ కారిడార్, వరంగల్ విమానాశ్రయానికి ఆర్థిక సహాయం వంటి అంశాలపై ఇద్దరు మంత్రులతో వేర్వేరుగా సీఎం చర్చించారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు వచ్చి, సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కేంద్ర మంత్రి నడ్డాను రేవంత్ కోరారు. వర్షాకాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్–జూన్ మాసాల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గాను కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని తెలిపారు. జూలైలో దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా 63 వేల టన్నులు, విదేశాల నుంచి దిగుమతి అయిన యూరియా 97 వేల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా.. కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేయడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను పెంచాలని కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని, వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ ఆదిభట్లలో అత్యున్నతమైన మౌలిక వసతులతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్%–%బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో–డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. 'పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని, కేంద్ర ప్రభుత్వం వాటికి మద్దతుగా నిలవాలని కోరారు.

జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ (ఎన్ఐసీడీఐటీ) ఆమోదించిన రూ.596.61 కోట్లను త్వరగా విడుదల చేయాలి. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్, ఇతర వసతుల కల్పనకు ఆర్థిక సహాయం చేయాలి. హైదరాబాద్%–%వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలి..'అని కోరారు. హైదరాబాద్%–%విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫీజబిలిటీపై అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు.

# కమలవికాసానికి రామచందర్‌రావు ప్రయత్నం...

తెలంగాణ రాష్ట్రంలో అధర్మ పాలన సాగుతోందని.. ఎన్నో హామీలతో మభ్యపెట్టి ఓట్లు దండుకున్న కాంగ్రెస్... ఇప్పుడు వాటిని అమలు చేయకుండా మోసగిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు విమర్శించారు. ప్రజలను వంచించిన అధర్మ ప్రభుత్వంపై ధర్మ యుద్ధాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రాంచందర్‌రావు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాష్ట్ర పార్టీ పగ్గాలు చేపట్టిన తరువాత స్థానిక ఎన్నికల్లో కమల వికాసం ద్వారా తన దూకుడును, తన ప్రతిభను నిరూపించుకునేందుకు ప్రయత్నాలుముమ్మరం చేశారు. ఈ క్రమంలో తెలంగాణ బీజేపీకి స్థానిక ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఇప్పటిదాకా లోకల్ బాడీ ఎన్నికలలో ప్రభావం చూపలేకపోవడం.. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ఇవి కీలకంగా మారిన నేపథ్యంలో బీజేపీ చీఫ్ దీనిని ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు దాదాపు రంగం రెడీ అయింది. ఇప్పటికే హైకోర్టు తీర్పుతో కదిలిన ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రభుత్వం దూకుడు ఎలా ఉన్నా.. దీనిని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు బీజేపీ ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ప్రధానంగా ఇప్పటి వరకు స్థానిక ఎన్నికల్లో బీజేపీ పెద్దగా దూకుడు చూపించలేదు. ఒక్క జీహెచ్ ఎంసీ ఎన్నికలు మినహా. పంచాయతీల్లో కమల వికాసం పెద్దగా లేదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ ప్రభావం తక్కువగా ఉందన్న అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యం లో ఇప్పుడు వచ్చిన అవకాశాన్నిసద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని రామచందర్‌రావు ప్రయ త్నిస్తున్నారు. ఈ క్రమంలో ఈసారి ఎన్నికల కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలనిని ర్ణయించారు. అదేవిధంగా ఇక నుంచి ప్రతి ఎన్నికలో పోటీ చేయాలని కూడా తీర్మానం చేసుకున్నారు. బీజేపీ క్షేత్ర స్థాయిలో బలపడాలంటే గట్టిగా కొట్లాడాలన్న భావనతో ముందుకు సాగుతున్నారు. అదేసమయంలో సర్కారుపై ఇక నుంచి స్థానిక సమస్యల మీద రెగ్యులర్‌గా ఫోకస్ పెట్టి.. సమస్యలను ప్రస్తావించడంతోపాటు.. ప్రజలకు చేరువ య్యేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ బాధ్యతలను ఫైర్ బ్రాండ్లుగా పేరున్న పార్టీ ముఖ్య నేతలకు అప్పగించనున్నారు. అదేసమయంలో రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు రావాలంటే బీజేపీకి ఓటేయాలన్న నినాదంతో రామచందర్‌రావు ముందుకు సాగనున్నట్లు తెలుస్తోంది.





# నా జీవితంలో సంతోషకరమైన రోజు ఇదే....

ఏపీ సీఎం చంద్రబాబు ఎక్కడ మాట్లాడినా.. ఎప్పుడు మాట్లాడినా.. పనులు, అభివృద్ధి గురించే మాట్లాడతారు. అలాంటిది ఆయన తొలిసారి.. తన ఇష్టాలను గురించి మాట్లాడటం ఆశ్చర్యంగా మారింది. ఇదే నాకు.. నా జీవితంలో ఇష్టమైన రోజు అంటూ.. సీఎం చంద్రబాబు ప్రకటించారు. దీనికి కారణం కూడా ప్రకటించారు. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణానదికి వరద పోటెత్తింది. దీంతో శ్రీశైలం జలాశయా నికి భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరింది. గతంలో ఎప్పుడో రోశయ్య హయాంలో వచ్చినట్టుగా వరద వచ్చింది. దీంతో శ్రీశైలం ప్రధాన గేట్లను సీఎం చంద్రబాబు ఇటీవల ఎత్తి.. నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. తనకు ఎంతో సంతోషకరమైన రోజు ఇదేనని వ్యాఖ్యానించారు. దీంతో సభ మొత్తం చప్పట్లతో నిండిపోయింది. అంతేకాదు.. జూలై తొలి వారంలోనే శ్రీశైలం ప్రాజెక్టు గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలి పెట్టడం కూడా ఇదే తొలిసారి అని చంద్రబాబు తెలిపారు. ఎప్పుడూ జూలై చివరి వారంలోనో.. ఆగస్టు మొదటి వారంలోనో నీటిని వదిలి పెడతామని చెప్పారు. కానీ.. ఈసారి మాత్రంజూలై తొలివారంలోనే ఇలా.. నీటిని వదిలి పెట్టే అవకాశం తనకురావడం తన జీవితం లో సంతోషాన్నిచ్చిన రోజుగా ఆయన అభివర్ణించారు. శ్రీశైలంలో ప్రస్తుతం 200 టీఎంసీల నీరు నిల్వ ఉందన్న ఆయన.. దీనిని సీమకు విడుదల చేయడం ద్వారా అక్కడి రైతులకు మేలు చేస్తామన్నా రు. సీమ అభివృద్ధికి తాను ఏమీ చేయలేదన్న విమర్శల్లో వాస్తవం లేదన్నారు. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారీ సీమ అభివృద్ధిపై దృష్టి పెట్టామన్నారు. ఇప్పుడు కూడా బనకచర్ల ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామని చెప్పారు.

# వెంకటగిరి రాజా వారి(VR) హై స్కూల్ పునః ప్రారంభం



నెల్లూరు నగరంలో వీఆర్(వెంకటగిరి రాజా వారి) మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్ ను పురపాలక శాఖ మంత్రి నారాయణ తో కలిసి ఏపి విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు.ఎంతోమంది ప్రముఖులు చదువుకున్న వీఆర్ హైస్కూల్ గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురై మూతపడింది. ఈ పాఠశాలలోనే చదువుకున్న మంత్రి నారాయణ గారు చొరవ తీసుకుని రూ.15 కోట్ల వ్యయంతో పాఠశాలను ఆధునీకరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దారు. జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ ఎండీ ఫరూక్ , నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి.షరణి తో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

పీ-4 స్ఫూర్తితో డీఎస్ ఆర్ గ్రూప్స్ నిధులతో మూలాపేటలో బాలికల ఉన్నత పాఠశాల, వీపీఆర్ ఫౌండేషన్ నిధులతో ఆర్ ఎస్ ఆర్ మున్సిపల్ హైస్కూల్ లో మౌలిక సదుపాయాల కల్పనకు శంకుస్థాపన చేశారు.




# గేట్ వే హబ్‌గా అమరావతి



విజయవాడలో నిర్వహించిన క్వాంటమ్ వ్యాలీ వర్క్ షాపులో ప్రతిపాదించిన డిక్లరేషన్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. దీంతో దేశంలోనే తొలిసారిగా అమరావతిలో అతిపెద్ద క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు కానుంది. భవిష్యత్తులో ఉద్యోగాలతోపాటు అభివృద్ధికి క్వాంటమ్ కంప్యూటరింగ్ ఉపయోగపడుతుందని కూటమి ప్రభుత్వం అంచనా వేస్తోంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గేమ్ ఛేంజర్ గా మారనుందని నిపుణులు అభివర్ణిస్తున్నారు. అమరావతిని గేట్ వే హబ్ గా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో క్వాంటమ్ డిక్లరేషన్ రూపొందించారు. క్వాంటమ్ పరిశోధన, ఆవిష్కరణ, అభివృద్ధి, మౌలిక సదు-పాయాలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 2035 నాటికి ప్రపంచ క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధే లక్ష్యంగా డిక్లరేషన్ ఆమోదించినట్లు ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. మరో 12 నెలల్లోనే క్వాంటమ్ వ్యాలీ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు సెక్రటరీ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ సెన్సింగ్, మెట్రాలజీ, క్వాంటమ్ మెటీరియల్స్ రంగాల్లో పరిశోధన, అభివృద్ధిని వేగవంతం చేయనున్నారు. క్వాంటమ్ టెక్నాలజీలో స్వయం సమృద్ధి సాధించడం, అంతర్జాతీయంగా భారత్ ను అగ్రగామిగా నిలబెట్టడం వంటి లక్ష్యాలతో ఈ డిక్లరేషన్ రూపొందించారు. వచ్చే 12 నెలల్లో ఏర్పాటు కానున్న క్యూ-చిప్-ఇన్ ద్వారా దేశంలో తొలి క్వాంటమ్ హబ్ ఏర్పాటు కానుందని అంటున్నారు. దీనివల్ల మన దేశ సైబర్ సెక్యూరిటీ వ్యవస్థ ఎవరూ ఛేదించలేనంత పటిష్టంగా మారుతుందని, వైద్య రంగంలో నయంకాని ఎన్నో రోగాలకు వ్యాక్సిన్లు, మందులు అందుబాటులోకి వస్తాయని, వాతావరణంలో మార్పులను, ప్రకృతి వైపరీత్యాలను కూడా ముందే పసిగట్టవచ్చని, దేశ


INVEST WHERE THE FUTURE'S HEADED IN
HYDERABAD
WITH
RADHEY GROUP
BUILT ON TRUST
A Home for New Dreams,
THE SKYE IS EXPANDING...
Towers B & C launched.
New Towers. New Hopes. New You.
A World of 100+ Amenities
RADHEY skye
2,3 & 3.5 BHK Homes
Starting at ₹98 Lakhs
Velimela, Kollur
9100 52 52 52
Rera: P01100006237 *T&C APPLY
From Gruhapravesam to Grand Celebrations!
4 & 5 BHK Villas
Starting at
₹5.6 CR*
28 Acres
292 Villas
220-800 Sq.Yds
3778 to 6500 Sft
LIMITED SIGNATURE
PRIVATE BACKYARD VILLAS AVAILABLE
RAAGA
4&5 BHK
Private Backyard Villas
Velimela, Kollur
9100 76 76 76
Rera: P01100004172 *T&C APPLY




# వైభవంగా 24వ తానా మహాసభలు మిన్నంటిన ఆటలు,పాటలు, కార్యక్రమాలు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 24వ ద్వై వార్షిక మహాసభలు డిట్రాయిట్ సబర్బ్ నోవైలో ఉన్న సబర్బన్ కలెక్షన్ షోప్లేస్ లో 3వ తేదీన వైభవంగా ప్రారంభమైంది. బాంక్వెట్ కార్యక్రమం, మహాసభల మొదటిరోజు కార్యక్రమాలకు దాదాపు 12వేలమంది రావడంతో నిర్వాహకులు ఉత్సాహంగా కనిపించారు. చివరిరోజున ఈ సంఖ్య మరింత పెరగవచ్చని వారు చెప్పారు. ఆటలు, పాటలు, సంగీత విభావరులు, సినిమా స్టార్ ల మాటలు, మెరుపులు, రాజకీయ నాయకుల ప్రసంగాలు వెరసి తానా మహాసభలు వేలాదిమందిని ఆకట్టుకున్నాయి.

జూల్కై 3వ తేదీన జరిగిన బాంక్వెట్ కార్యక్రమాలు తానా కాన్ఫరెన్స్ ఛైర్మన్ గంగాధర్ నాదెళ్ళ, కన్వీనర్ ఉదయ్ కుమార్ చాపలమడుగు. కాన్ఫరెన్స్ నాయకులు సునీల్ పంత్ర, కిరణ్ దుగ్గిరాల, జో పెద్దిబోయిన తదితరుల ఆధ్వర్యంలో సాగాయి. ఈ సందర్భంగా పలు విభాగాల్లో సేవలందించిన వారికి తానా మెరిటోరియస్ అవార్డులను బహూకరించారు. సైంటిఫిక్ రీసెర్చ్, ఎంట్రప్రెన్యూర్ షిప్ లో ప్రతిభ చూపినందుకుగాను డా. బెజవాడ శ్రీనివాసరావుకు అవార్డును బహూకరించారు. మెడిసిన్ విభాగంలో డాక్టర్ ముక్కామల శ్రీనివాస్ కు అవార్డును ఇచ్చారు. లిటరేచర్ విభాగంలో తానాఎక్సలెన్స్అవార్డును డాక్టర్ వడ్లమూడిబాబుకు అందించారు. అకాడమిక్ ఆచీవ్‌మెంట్స్‌కుగాను నాదెళ్ళ ప్రణయ్ కు, ఫైనాన్షియల్ టెక్నాలజీ రంగంలో ప్రతిభ చూపిన యార్లగడ్డ రఘుకు, పొలిటికల్ విశ్లేషకుడు ఆది సతికి, మెడిసిన్,కమ్యూనిటీ సర్వీస్ కు గాను డా. కాకర్ల జగన్మోహనరావుకు, సాహిత్యవిభాగంలో ప్రసాద్ తోటకూరకు, తెలుగు బ్రాడ్ కాస్టింగ్ లో ఉదయగిరి రాజేశ్వరికి, మెడిసిన్, జీన్ థెరపికి గాను డాక్టర్ ముసునూరు కిరణ్‌కు, ఫైనాన్స్ టెక్నాలజీలో డాక్టర్ పరుచూరి శ్రీనివాస్‌కు, సర్వీస్ విభాగంలో డా. నల్లమోతు బ్రహ్మాజీకి, ఎడ్యుకేషన్, కమ్యూనిటీ సర్వీస్‌లో డా. చెరుకుపల్లి నెహ్రూకు, అగ్రికల్చర్ విభాగంలో పాతూరి నాగభూషణంకు, కమ్యూనిటీ సర్వీస్ లో తిపిర్నేని తిరుమలరావుకు, ఆర్ట్స్ విభాగంలో శ్రీమతి ఆసూరి విజయకు, కళల విభాగంలో శ్రీమతి సంధ్యశ్రీ ఆత్మకూరికి, మెడిసిన్, మెడికల్ ఎడ్యుకేషన్ విభాగంలో డా. కొట్టమసు సాంబశివరావుకు, కమ్యూనిటీ సర్వీస్ విభాగంలో కోగంటి సునీల్ కు, ఎడ్యుకేషన్, కమ్యూనిటీ సర్వీస్ విభాగంలో గోరంట్ల వాసు బాబుకు, సినిమా క్రాఫ్ట్స్ అండ్ ఆర్ట్స్ విభాగంలో మిరియాల అరుణ్‌కు, తానా ప్రత్యేక ప్రశంస అవార్డును కొడాలి నరహరికి, చెరుకూరి రవి, వంకాయలపాటి శ్రీనివాస్‌కు, గోగినేని సతీష్, అప్పలనేని నవీన్, భద్రరాజు సుబ్రహ్మణ్యం, కిలారు అనిల్, ఆలపాటి బిల్హన్, గౌతమ్ అమర్నేని తదితరులకు అవార్డులను బహూకరించారు. పలువురు డోనర్లు, తానా నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు ఈ వేడుకలకు తరలివచ్చారు.

జూల్కై 4వ తేదీన కాన్ఫరెన్స్ కార్యక్రమాలు వైభవంగా సాగాయి. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. దాదాపు 8వేలమందికిపైగా తెలుగువాళ్ళుకుటుంబ సమేతంగా ఈ వేడుకలకు తరలిరావడంతో ప్రాంగణమంతా తెలుగుపండుగ వాతావరణం కనిపించింది. దానికితోడు నిర్వాహకులు ఏర్పాటు చేసిన అలంకరణలు, కార్యక్రమాలు తెలుగు వైభవాన్ని మరోసారి అమెరికన్లకు తెలియజేసింది. సుమారు వంద మంది కళాకారుల'తర తరాల తెలుగు వైభవం' పై ప్రదర్శనలిచ్చారు. తెలుగు వైభవాన్ని కళ్లకు కట్టేలా కళారత్న కేవీ సత్యనారాయణ గారు డైరెక్ట్ చేసిన ఈ నృత్యరూపకం అందర్నీ ఆకట్టుకుంది. గౌతమీపుత్ర శాతకర్ణి, కాకతీయుల రుద్రమ, శ్రీకృష్ణదేవరాయలు వంటి మహోన్నత తెలుగు చక్రవర్తులను ఈ ప్రదర్శనలో గుర్తుచేసుకున్నారు. అలాగే కవిత్రయం, బమ్మెర పోతన, అల్లసాని పెద్దన, వేమన, అన్నమయ్య, శ్రీ రామదాసు, త్యాగరాజు వంటి కవుల విశేషాలను వివరించారు.

కాన్ఫరెన్స్ కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, కన్వీనర్ ఉదయ్ కుమార్ చాపలమడుగు, గంగాధర్ నాదెళ్ళ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. బోర్డ్ ఛైర్మన్ నాగేంద్ర కొడాలి, ఫౌండేషన్ ఛైర్మన్ శశికాంత్ వల్లేపల్లిని, ప్రెసిడెంట్ ఎలక్ట్ నరేన్ కొడాలి, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ శ్రీనివాస్ లావు, మాజీ అధ్యక్షులు హనుమయ్య బండ్ల, ప్రసాద్ తోటకూర, జయరాం కోమటి, లావు అంజయ్య చౌదరితోపాటు కాన్ఫరెన్స్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన ఎపి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, మంత్రి పితాని సత్యనారాయణ, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, నటుడు మురళీ మోహన్ కూడా వేదికపైకి వచ్చి మాట్లాడారు. భగవద్గీత ప్రవచన కర్త గంగాధర్ శాస్త్రి, సంగీత దర్శకుడు ఆర్. పి. పట్నాయక్ కూడా ఈరోజు వేడుకల్లో పాల్గొన్నారు. వివిధ కార్యక్రమాల్లో భాగంగా ఉభయగోదావరి జిల్లాల ఎన్నారైల సమావేశం, కృష్ణాజిల్లా ఎన్నారైల మీట్, అమరావతి ఎన్నారైల సమావేశం జరిగింది. ఇందులో ఆయా ప్రాంతాలకు చెందిన రాజకీయ నాయకులతోపాటు ఎన్నారైలు పాల్గొని ఆయా జిల్లాలకు అవసరమైన విషయాలపై చర్చించారు.



తానా రెండవ రోజున కూడా పలువురిని ఘనంగా సత్కరించారు. దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు గారెని తానా గౌరవించింది. తెలుగు చిత్రపరిశ్రమకు ఆయన చేసిన సేవను గుర్తిస్తూ.. తానా ఎన్టీఆర్ అవార్డుతో ఆయన్ను సత్కరించింది. తెలుగుసినీరంగానికిచెందిన ఐశ్వర్య రాజేష్, నిఖిల్, రాజేంద్రప్రసాద్, యెర్నేని నవీన్ తదితరులను కూడా తానా నాయకులు ఘనంగా సత్కరించారు. అనంతరం వారు ప్రసంగించి తానా చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఎన్నారైల కృషిని అభినందించారు. ఫ్యాషన్ షో, సాంస్కృతిక ప్రదర్శనలు, సునీత్-ఎస్పీ చరణ్‌ల సంగీత విభావరి ఆకట్టుకుంది. సుమ వ్యాఖ్యాతగా కార్యక్రమాలను ఆకట్టుకునేలా నిర్వహించారు. సమంత మెరుపులు, తమన్ సంగీత హోరు నడుమ ముగిసిన తానా మహాసభలు



మహాసభల చివరిరోజున క్రేజీ హీరోయిన్ సమంత రాకతో ఆడిటోరియం క్రిక్కిరిసిపోయింది. మరోవైపు తమన్ సంగీత విభావరితో దద్దరిల్లిపోయింది. చివరిరోజు వేడుకలను తిలకించేందుకు దాదాపు 15వేలమందికిపైగా వచ్చారు. ఆటలు, పాటలు, సంగీత విభావరులు, సినిమా స్టార్ ల మాటలు, మెరుపులు, రాజకీయ నాయకుల ప్రసంగాలు వెరసి తానా మహాసభలు 3రోజులపాటు అంగరంగ వైభవంగా ముగిసింది.

చివరిరోజున కూడా పలు కార్యక్రమాలు జరిగాయి. జానపద




నృత్యాలు, పాటలు, మహాసభల సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలిచిన టీమ్‌లకు అవార్డులను బహూకరించారు. అమెరికాలోని యూత్ తో సినిమా నృత్య కార్యక్రమం ఆకట్టుకుంది. స్థానిక కళాకారులు ప్రదర్శించిన గోపికా నృత్యం, గజేంద్రమోక్షం నాటకం, శ్రీవారి వైభవం నృత్యరూపకం, హైదరాబాద్‌లోని అక్షర గ్రూపు ప్రదర్శించిన నందకిషోరుడు శాస్త్రీయ నృత్యం, కృష్ణం వందే జగద్గురుమ్ ఫ్యూషన్ డ్యాన్స్,




మోహినీ భస్మాసుర నృత్యరూపకం వంటి కార్యక్రమాలు జరిగాయి. ఇంద్రనీల్ శివతాండవం ఆకట్టుకుంది. మీట్ అండ్ గ్రీట్ పేరుతో మహాసభలకు వచ్చిన సినీనటీనటులతో కార్యక్రమం జరిగింది. ఐశ్వర్యరాజేష్, నిఖిల్ సిద్ధార్థ పాల్గొన్నారు.

**సమంత రాకతో ఉత్సాహం**




ఈ కార్యక్రమానికి స్టార్ హీరోయిన్ సమంత కూడా హాజరవడం ప్రేక్షకుల్లో ఉత్సాహం నింపింది. తనకు ఈ వేదికపై నిలబడే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పిన సమంత.. తను ప్రతి ఏటా తానా గురించి వింటూనే ఉన్నానన్నారు. 'ఏ మాయ చేశావే' చిత్రం నుంచే తమలో ఒకరిగా చూసిన తెలుగు వారికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. తాను ఏ నిర్ణయం తీసుకునేటప్పుడ్కైనా తెలుగు వారు ఏమనుకుంటారు? అనే ఆలోచిస్తానని చెప్పారు. 'నాకు ఒక ఐడెంటిటీ, ఒక ఇల్లు.. నేను ఇక్కడే ఉండాలనే ఫీలింగ్ అందించింది మీరే' అని చెప్తూ భావోద్వేగానికి గురయ్యారు. తన 'ఓ బేబీ' చిత్రం అమెరికాలో మిలియన్ డాలర్లు కలెక్షన్ చేసినప్పుడు చాలా ఆశ్చర్యపోయానని, ఆ సమయంలో ఎంతో దూరంగా ఉన్నా అమెరికాలోని తెలుగు వారంతా తన మనసుకు మాత్రం చాలా దగ్గరగా ఉన్నారని చెప్పారు.

**మురళీమోహన్‌కు, బిఆర్ నాయుడుకు అవార్డులు**

టాలీవుడ్ సీనియర్ నటుడు మురళీమోహన్‌కు తానా జీవితసాఫల్య పురస్కారాన్ని అందజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బి.ఆర్. నాయుడుకు తెలుగుతేజం అవార్డుతో సత్కరించారు. బిఆర్ నాయుడు రాలేకపోయినందువల్ల ఆయన బదులు టీవీ5 మూర్తి అందుకున్నారు. ఎల్.వి. ప్రసాద్ అవార్డును కూడా ఆయన మనవరాలు రాధ అందుకున్నారు. ధర్మారావుకు సంస్కృతి రత్న అవార్డును బహుకరించారు.

**దద్దరిల్లిపోయిన తమన్ సంగీత విభావరి**

మహాసభల చివరిన ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ సంగీత



విభావరి జరిగింది. సూపర్ హిట్ చిత్రాల్లోని పాటలకు ఆయన వేసిన సంగీతం వచ్చినవారిని ఉర్రూతలూగించింది. పాటలు, సంగీతానికి ఎంతోమంది డ్యాన్స్‌లు చేయడం విశేషం.



ఇలా ఎన్నో కార్యక్రమాలతో మూడురోజులపాటు తానా మహాసభలు ఘనంగా జరిగి 5వ తేదీన ముగిసింది. ఈ మహాసభలను విజయవంతం చేసిన అందరికీ కాన్ఫరెన్స్ ఛైర్మన్ గంగాధర్ నాదెళ్ళ, కన్వీనర్ ఉదయ్‌కుమార్, సునీల్ పంట్ర, కిరణ్ దుగ్గిరాల, జో పెద్దిబోయిన తదితరులు ధన్యవాదాలు తెలియజేశారు.

## తానా మహాసభల్లో ఆకట్టుకున్న ధీమ్ తానా ఫైనల్స్ విజేతలకు బహుమతుల ప్రదానం

డెట్రాయిట్‌లో జరిగిన తానా 24వ మహాసభల వేదికపై జరిగిన ధీమ్‌తానా ఫైనల్స్ పోటీలకు మంచి స్పందన వచ్చింది. ధీమ్ తానా ఛైర్ నీలిమ మన్నె ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు వివిధ నగరాల్లో రీజినల్ పోటీలను నిర్వహించారు. ఈ ప్రాంతీయ పోటీలకు అద్భుతమైన స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. మహాసభల వేదికపై జరిగిన ఫైనల్ పోటీలలో 11 ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 400 మందికి పైగా కళాకారులు పాల్గొని కొత్త రికార్డు సృష్టించారు. వేదికపై ప్రదర్శించిన ఈ అసాధారణ ప్రతిభకు న్యాయనిర్ణేతలు మంత్రముగ్ధులయ్యారు. ఉత్తర అమెరికాలో అద్భుతమైన ప్రతిభావంతులు ఉన్నారని ఈ పోటీలు మరోసారి నిరూపించాయి. విజేతలకు ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్.పి. పట్నాయక్ ఇతర ప్రముఖులు బహుమతులను అందించారు. ఈ పోటీల్లో గెలిచినవారిని, పాల్గొన్నవారిని ధీమ్ తానా కమిటీ నాయకులు అభినందించారు.

**సినీ నృత్య విభాగ విజేతలుగా**

సబ్-జూనియర్స్ విభాగంలో ఆకర్ష వారణాసి, మోక్షిల నాయుడు దుంపల, ఈవా రషీద్, జియాన కొండ్ర, అక్షిత బాలకుమార్. రన్నరప్ గా








సుక్రిత్ తుమికి, ఆర్నికా గోరిజావోలు, అభినవ్ కోగంటి, వరేణ్య చీమలకొండ, శౌర్య రుద్ర ఆత్మకూరి, కృతార్థ్ ఏలటి, అకిరా తొట్టెంపూడి, అభిషిక్త్ ఇరుజొల్ల, ద్వితీయ రన్నరప్ లుగా ఆశ్నా మంచినబెలే, నల్లాల, ఆద్యాశ్రీ ఇండగుల, భవిష్య కసు, లాస్య కొప్పకులా నిలిచారు.

జూనియర్స్ విజేతలుగా ఆరాధ్య తుమికి, ఆద్రిజా ముత్యాల, ఫణి సాయి అమేయ పెటేటి, పాయల్ కుమార్ పిల్ల, దీదీప్య శిరేమామిల్ల, యక్షిత్ ఏలటి, ఆర్నవ్ ముత్యాల, తమాన్ మొగిలి, ప్రథమ రన్నరప్‌గా రాయన్ష్ బొద్దు, అక్షిత బొద్దు, ద్వితీయ రన్నరప్ గా లాస్రిత బోరుసు, లక్ష్మి సహస్ర కుమ్మరశెట్టి నిలిచారు.

సీనియర్స్ విభాగంలో విజేతలుగా సహస్ర తుపాకులా, నందిని దాసరి, ప్రథమ రన్నరప్ గా హిమ ఆదిమూలం, అపూర్వ స్వామిశెట్టి, హన్సిని చల్లా, నక్షత్ర అబ్బూరి, జేష్ణ చామర్తి, సంజన ధనశేఖర్, యశ్వి దేవభక్తుని. ద్వితీయ రన్నరప్ గా ఆలేఖ్య వేలగ, సహస్ర సురవరపు, ధృతి తల్లూరి, వైష్ణవి చిలుములా, స్నిగ్ధ బూర్ల, వైష్ణవి మన్నవ నిలిచారు.

అడల్ట్స్ విభాగంలో...విజేతలుగా వీణ యేటూరు, కస్తూరి జయచంద్రన్, లక్ష్మి జయంతకుమార్, లావణ్య పెరతోటి, హిమాశ్రీ కండీ, శ్రావ్య గద్దె ప్రథమ రన్నరప్ లుగా స్వాతి గోపాలా, సౌజన్య యర్రంరెడ్డి, భవ్య పెంచాల, సౌజన్య దీవేల, హరిత, అవ్ని, కార్తీక్, విశిష్ట, పరిణీత, రిద్ధి నిలిచారు.

**శాస్త్రీయ నృత్య విజేతలుగా**

సబ్-జూనియర్స్ విభాగంలో విజేతలుగా శ్రేష్ఠ పాండే, నాగ పరిణీత ఓగేటి, అన్య నన్నపనేని, దేవంశి బిడ్డల, ప్రథమ రన్నరప్ గా వర్షిణి దొంగరి, శ్రేణ శ్రీహిత, ద్వితీయ రన్నరప్ గా అక్షిత బాలకుమార్, ఆకర్ష వారణాసి, ఈవా రషీద్, స్నైనాశ్రీ గొట్టిపాటి, రేనాశ్రీ గొట్టిపాటి, మోక్షిల నాయుడు దుంపల నిలిచారు.

జూనియర్స్ విభాగంలో విజేతలుగా లాస్య బోల్లెంపల్లి, శ్రీవేద సుంకరి, లాస్య పొలోజు, సాయిసాన్వి మక్కపాటి, హరిణి బాలాజీ, దీప్‌షిక తంగెళ్ళ

ప్రథమ రన్నరప్ లుగా లాహరి వైడ, విభ నరపరాజు, శ్లోక దేవభతుని, శ్రేయ కాకసాని, చార్వి వేణిశెట్టి, ద్వితీయ రన్నరప్ లుగా అక్షయ వేలంపల్లి, థాన్సి తాతిపాముల ఉన్నారు.

సీనియర్స్ విభాగంలో విజేతలుగా అనుశ్రీ మానేపల్లి, సహస్ర గాడే ఎంపికయ్యారు. ప్రథమ రన్నరప్ గా ద్యుతి, నిహాల్ బండ్ల నిలిచారు.

అడల్ట్స్ విభాగంలో విజేతలుగా సాధన ఆదివి, మౌనిక దుర్భా, ఆశ్రిత ఆకులా, ప్రథమ రన్నరప్ లుగా శిల్ప బజ్జూరి, శ్రిత రెపాల నిలిచారు.

శాస్త్రీయ గానం-సబ్-జూనియర్స్ విభాగంలో విజేతగా రుహిక మాణికంటి, ప్రథమ రన్నరప్ గా ఆరోన్ పొన్నంరెడ్డి, ద్వితీయ రన్నరప్ గా వైష్ణవి వాడిగచెర్ల నిలిచారు.

జూనియర్స్ విభాగంలో విజేతగా హర్షిత నెలాభొట్ల ఎంపికయ్యారు. ప్రథమ రన్నరప్ గా శ్రీనిత్య చెరుకూరి, ద్వితీయ రన్నరప్‌గా సంయుత కోమలి నిలిచారు.

సీనియర్స్ విభాగంలో విజేతగా అద్వైత్ బొండుగుల నిలిచారు. ప్రథమ రన్నరప్ గా రుజుల ఖాదరి, ద్వితీయ రన్నరప్ గా హర్షిత వంగవేటి ఉన్నారు.

అడల్ట్స్ విభాగంలో విజేతలుగా శ్రీ రంజిత శెట్టలూరు, ప్రథమ రన్నరప్ గా మస్తాన్ వెంపల్లి, ద్వితీయ రన్నరప్ గా ప్రియాంక దండిభట్ల ఉన్నారు.

సినీ గాన విజేతలుగా సబ్-జూనియర్స్ విభాగంలో థాన్విక తబ్జుల్ విజేతగా నిలిచారు. ప్రథమ రన్నరప్ - సియా అదెం, ద్వితీయ రన్నరప్ - కృష్ణ చంద్రగిరి ఉన్నారు.

జూనియర్స్ విభాగంలో ఉమ వేములపల్లి విజేతగా నిలిచారు. ప్రథమ రన్నరప్ - రిత్విక తబ్జుల్, ద్వితీయ రన్నరప్ గా అధిప్ పిసిపాటి నిలిచారు.

సీనియర్స్ విభాగంలో విజేతగా అద్వైత్ బొండుగుల ఉన్నారు. ప్రథమ రన్నరప్ గా ఐశ్వర్య నన్నూర్, ద్వితీయ రన్నరప్-రిషిత్ గద్దె నిలిచారు.

అడల్ట్స్ విభాగంలో విజేత శ్రీరంజిత శెట్టలూరు నిలిచారు. ప్రథమ రన్నరప్ - రాధా మాధురి కోటంరాజు, ద్వితీయ రన్నరప్ గా ప్రశాంత్ ఆర్రమ్ ఉన్నారు.

బ్యూటీ పేజెంట్ విజేతలుగా

మిస్ తానా 2025: విజేతగా ఆస్థా మామిడి నిలిచారు. ప్రథమ రన్నరప్ గా మోహన గ్రీష్మ గుడిమల్ల, ద్వితీయ రన్నరప్ గా గీతిక పిల్లలమర్రి ఉన్నారు.

మిస్ టీన్ తానా 2025 గా విజేత లుగా మైథిలి గోవిందమ్, ప్రథమ రన్నరప్ గా శ్రీనిక తన్వి నీల, ద్వితీయ రన్నరప్ గా సంజన పొట్నూరు నిలిచారు.

మిసెస్ తానా 2025 పోటీల్లో స్వప్నికా రాతకొండ విజేతగా నిలిచారు. ప్రథమ రన్నరప్ గా హర్షిణి తనుకు. ద్వితీయ రన్నరప్ గా ప్రశాంతి సుధా కోస్గి నిలిచారు.







# తానా సైనికుడిని మీ విశ్వాసాన్ని వమ్ము చేయను కొత్త ప్రెసిడెంట్ నరేన్ కొడాలి

**ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) కొత్త ప్రెసిడెంట్‌గా నరేన్ కొడాలి బాధ్యతలను చేపట్టారు. తానా 24వ మహాసభల్లో చివరిరోజున నరేన్ కొడాలి, ఆయన టీమ్ బాధ్యతలను చేపట్టింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తానాను మన పెద్దలు ఎంతో ఆశయంతో స్థాపించారు. స్వర్ణోత్సవాలు జరుపుకునే సమయంలో నేను ప్రెసిడెంట్ అయ్యే అవకాశాన్ని మీరంతా కలిగించారు. తానాలో నేను ఈ పదవిని చేపట్టడానికి ముందు ఓ సైనికుడిగా పోరాడిన విషయం మీకు తెలిసిందే. నా మీద విశ్వాసం ఉంచి నన్ను మీరు ఈ పదవికి ఎన్నుకుని నాపై బాధ్యతను పెట్టారు. ఈ స్వర్ణోత్సవాల వేళ తానాను మరింత బలంగా మార్చడానికి నేను  కృషి చేస్తాను.**

సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యాపరమైన కార్యక్రమాలతో తానాను మరింత బలంగా ఉండేలా చేస్తాను. ఇందుకోసం నాకు మద్దతుగా ఉండే టీమ్ ఉండాలన్న ఆశయంతో ఈ టీమ్ను ఎంచుకున్నాము. ఇప్పటి నుంటి ఈ టీమ్ తానా అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తుంది. నువ్వు తానాకు రావాలని నన్ను గుర్తించి తానాలో తీసుకువచ్చిన మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన, పెద్దలు జయరామ్ కోమటి, గంగాధర్ నాదెళ్ళ సహకారంతో కొత్తగా బాధ్యతలు చేపట్టిన నా కార్యవర్గంతో కలిసి తానాను అన్నీ విధాలుగా ముందుకు తీసుకువెళుతానని హామి ఇస్తున్నాను. నరేన్ కొడాలితోపాటు తానా కొత్త టీమ్  కూడా బాధ్యతలు చేపట్టింది.




శ్రీనివాస్ లావు (ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్), సునీల్ పంత్రా (సెక్రటరీ), వెంకట(రాజా) కసుకుర్తి (ట్రజరర్), లోకేష్ కొణిదెల (జాయింట్ సెక్రటరీ), రాజేష్ యార్లగడ్డ (జాయింట్ ట్రజరర్), కృష్ణ ప్రసాద్ సోంపల్లి (ఇంటర్నేషనల్ కోర్డినేటర్), మాధురి ఏలూరి (హెల్త్ సర్వీస్ కో ఆర్డినేటర్), నాగ మల్లేశ్వరరావు పంచుమర్తి (స్పెషల్ ప్రాజెక్ట్స్ కో ఆర్డినేటర్), పరమేష్ దేవినేని (మీడియా కోఆర్డినేటర్), సాయి బొల్లినేని (కమ్యూనిటీ సర్వీస్ కోఆర్డినేటర్), సోహ్నా అయినాల (ఉమెన్స్ సర్వీసెస్ కో ఆర్డినేటర్), సాయిసుధ పాలడుగు (కల్చరల్ సర్వీసెస్ కో ఆర్డినేటర్), సునీల్ కాంత్ దేవరపల్లి (సోషల్ వెల్ఫేర్ కో ఆర్డినేటర్), శివలింగ ప్రసాద్ చావా (స్పోర్ట్స్ కో ఆర్డినేటర్), వెంకట్ అడుసుమిల్లి (ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్), ఉమ కటికి (ఎన్నారై స్టూడెంట్ కో ఆర్డినేటర్), వెంకట్ సింగు (బెనిఫిట్స్ కో ఆర్డినేటర్) గా బాధ్యతలు స్వీకరించారు. అలాగే ఫౌండేషన్ ట్రస్టీలుగా శ్రీకాంత్ దొడ్డపనేని, కిరణ్ దుగ్గిరాల, త్రిలోక్ కంతేటి, సతీష్ కొమ్మన, దేవేంద్ర రావు లావు, ఠాగూర్ మల్లినేని, సతీష్ మేకా, శ్రీనివాస్ ఓరుగంటి, మధుకర బి. యార్లగడ్డ, ఫౌండేషన్ డోనర్ ట్రస్టీలుగా శ్రీనివాస్ చంద్ గొర్రెపాటి, ప్రసాద నల్లూరి, బోర్డ్ డైరెక్టర్లుగా వెంకట్ కోగంటి, భరత్ మద్దినేని, జనార్ధన్ నిమ్మలపూడి, అనిల్ చౌదరి ఉప్పలపాటి, నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి బాధ్యతలు చేపట్టారు తానా ప్రాంతీయ ప్రతినిధులుగా న్యూ ఇంగ్లాండ్ మౌనిక మణికొండ, న్యూయార్క్  శ్రీనివాస్ భర్తవరపు, న్యూజెర్సీ  సుధీర్ చంద్ నారెపాలెపు, మిడ్ అట్లాంటిక్ ఫణి కుమార్ కంతేటి, క్యాపిటల్ ఏరియా సుధీర్ నాయుడు కొమ్మి, అప్పలాచియన్ రవి చంద్ర వడ్లమూడి సౌత్ ఈస్ట్ శేఖర్ కొల్లు, నార్త్ రాంప్రసాద్ చిలుకూరి, ఒహియో వ్యాలీ ప్రదీప్ కుమార్ చందనం, సౌత్ సెంట్రల్ రవి కుమార్ పోట్ల, డిఎఫ్డబ్ల్యు సతీష్ బాబు కోటపాటి, సౌత్ వెస్ట్ మనోజ్ కుమార్ పాలడుగు, నార్త్ సెంట్రల్ రామకృష్ణ వంకిన, సదరన్ కాలిఫోర్నియా హేమకుమార్ గొట్టి, నార్తర్న్ కాలిఫోర్నియా సు-ధీర్ ఉన్నం, నార్త్ వెస్ట్ సుంకరి శ్రీరామ్ కూడా బాధ్యతలు చేపట్టారు.



## తానా ఫౌండేషన్ ట్రస్టీగా ఠాగూర్ మల్లినేని

పెనమలూరుకు చెందిన ఠాగూర్ మల్లినేని అమెరికాలో స్థిరపడటంతోపాటు అతి పెద్ద తెలుగు సంఘమైన ఉత్తర అమెరికా తెలుగుసంఘం (తానా)లో కీలకపాత్రను పోషిస్తూ వస్తున్నారు. ఇటీవల జరిగిన తానా ఎన్నికల్లో 2025%-%29 సంవత్సరానికి గాను ఫౌండేషన్ ట్రస్టీగా ఆయన ఎన్నికయ్యారు. తానా ఫౌండేషన్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో పేదలకు, రైతులకు, విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని అందిస్తానని, గతంలో కూడా పెనమలూరుకు ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించానని, ఇప్పుడు ఫౌండేషన్ ట్రస్టీగా పెనమలూరులోని పేదలకు మరింతగా సహాయాన్ని చేస్తానని చెప్పారు. ఉచిత నేత్ర వైద్యచికిత్స శిబిరాల ఏర్పాటు, విద్యార్థుల చదువుకు స్కాలర్ షిప్ ల పంపిణీ వంటివి చేస్తానని ఆయన హామి ఇచ్చారు. కాగా ఆయన ఎంపిక పట్ల పెనమలూరులోని పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

## తానా మహాసభల్లో పాఠశాల స్టాల్ ప్రముఖుల ప్రశంసలు




అమెరికాలోని డెట్రాయిట్‌లో మూడు రోజుల పాటు తానా 24వ మహాసభలు జరిగాయి. ఈ మహాసభల్లో  భాను మాగులూరి ఆధ్వర్యంలో పాఠశాల  స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మైలవరం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షులు, పద్మ భూషణ్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, మిర్చి యార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు ప్రారంభించారు. భాషే బంధానికి మూలమని శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, తంగిరాల సౌమ్య అన్నారు. ఈ సందర్భంగా వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ భాష వారసత్వ సాంస్కృతిక సంపదని అన్నారు. ఈ తరానికి, గడచిన తరాలకూ మధ్య భాషే వారధి అని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ పిల్లలకు ఏ భాషలో విద్యాబోధన చేసినా వారికి చక్కని తెలుగు నేర్పించాల్సిన బాధ్యత ఇక్కడి సమాజంపై ఉందని అన్నారు. అందుకు తానా-పాఠశాల ఈ బాధ్యతను స్వీకరించి ఉదాత్తంగా పనిచేయటం అభినందనీయమని అన్నారు. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ భాషను చంపే తరంగా మనం మిగిలి పోకూడదని అన్నారు. ఇక్కడ తెలుగు భాషను, కళలను తెలుగు వారి సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాలని అన్నారు. అనంతరం బాల బాలికలకు తెలుగు పుస్తకాలను పంపిణీ చేశారు.




## అట్లాంటాలో ఫోర్సిత్ కౌంటీ షెరీఫ్ సిబ్బందికి తానా నాయకుల సత్కారం

కమ్యూనిటీకి సేవలందించడంలో తమ జీవితాన్ని అంకితం చేసిన ధైర్యవంతులైన అధికారులకు మన హృదయ పూర్వక కృతజ్ఞతను తెలియజేయాలనే లక్ష్యంతో తానా అట్లాంటా టీమ్ సేవ చేసేవారికి తమవంతు సేవ చేయడం అన్న భావనతో ఓ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. కమ్మింగ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఫోర్సిత్ కౌంటీ షెరీఫ్ కార్యాలయం – సౌత్ ప్రీసింక్ట్ సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ విందు భోజనాన్ని తానా నాయకులు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా షెరీఫ్ కార్యాలయంతో సమన్వయం చేయడంలో చొరవ చూపిన శ్రీరామ్ రాయలకు, ఈవెంట్ నిర్వహణ బాధ్యతలు తీసుకున్న శేఖర్ కొల్లుకు తానా అట్లాంటా నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి షెరీఫ్ కార్యాలయ సిబ్బంది, కమ్యూనిటీ నాయకులు హాజరయ్యారు. తానా మాజీ అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు గారు, బోర్డ్ సభ్యుడు శ్రీనివాస్ లావుతోపాటు ఇతర తానా నాయకులు మాలతి నాగభైరవ, సోహినీ అయినాల, శేఖర్ కొల్లు, సునీల్ దేవరపల్లి, శ్రీనివాసులు రామిశెట్టి, మురళి బొడ్డు, శ్రీనివాస్ ఉప్పు, పూలని జాస్తి, మధుకర్ యార్లగడ్డ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువ తానా నాయకులు పాల్గొనడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. అమితా యార్లగడ్డ, ఆరుషి నాగభైరవ, అవనీష్ లావు వంటి యువతరం ఈ కార్యక్రమంలో భాగస్వాములవడం అందరినీ ఆకట్టుకుంది. యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో తానా నాయకులు ఎల్లప్పుడూ ముందుంటున్నారు.




## అట్లాంటాలో తానా పికిల్ బాల్ టోర్నమెంట్ విజయవంతం

తానా మహాసభలను పురస్కరించుకుని జూన్ 22న గ్రేటర్ అట్లాంటా ఆల్ఫారెట్టాలోని ఫోర్టియస్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగిన తానా పికిల్‌బాల్ టోర్నమెంట్ విజయవంతమైంది. ఈ టోర్నమెంట్ లో 50కి పైగా టీమ్ లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ విజయవంతానికి తానా నాయకులు, వలంటీర్లు కృషి చేశారు. తానా మాజీ అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు ఈ టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన దిశానిర్దేశం చేయగా, బోర్డ్ డైరెక్టర్ శ్రీనివాస్ లావు మార్గదర్శకత్వం చేశారు. భరత్ మద్దినేని (కోశాధికారి), వినయ్ మద్దినేని (ఫౌండేషన్ కోశాధికారి), కిరణ్ గోగినేని (ఫౌండేషన్ జాయింట్ కోశాధికారి), మధుకర్ యార్లగడ్డ (ప్రాంతీయ ప్రతినిధి – సౌత్ ఈస్ట్) టోర్నమెంట్‌ను పర్యవేక్షించారు. తానా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నాగ పంచుమర్తి టోర్నమెంట్ రూపకల్పనతోపాటు సజావుగా జరిగేలా చూశారు. చలమయ్య బచ్చు, లక్కీ, ఉదయ్ తదితరులు టోర్నమెంట్ విజయానికి అవసరమైన మద్దతును అందించారు. వీరితోపాటు ఈ టోర్నమెంట్ విజయానికి సహకరించిన సోహిని అయినాల (మహిళా సేవల సమన్వయకర్త), శశి దగ్గుల, చందు, లక్ష్మి, ఉదయ్, ఎజెలకు కూడా తానా నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

## తానా లో కృష్ణాజిల్లా ఎన్ఆర్ఐ ల సమావేశం




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) 24వ ద్వైవార్షిక మహాసభలు డిట్రాయిట్ సబర్బ్ నోవైలో ఉన్న సబర్బన్ కలెక్షన్ షోప్లేస్ లో 2వ రోజు వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వహించారు. కృష్ణా జిల్లా ఎన్నారైల మీట్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రస్తుత జాయింట్ సెక్రటరీ వెంకట్ కోగంటితో పాటు E.C members నాగపంచుమర్తి, రవి వడ్లమూడి, రాజా కసుకుర్తి, నరేష్ రావూరి, రాజా సూరపనేని, ఠాగూర్ మల్లినేని, కిరణ్ దుగ్గిరాల, పరుచూరి రామకృష్ణ సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో ఏపి రాష్ట్ర ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్, రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఏబివి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, కృష్ణా జిల్లాను జగన్ పాలనలో అన్యాయంగా విడగొట్టి ఎన్టీఆర్ జిల్లా, కృష్ణా జిల్లాగా చేశారని, ఎన్టీఆర్ అనే వ్యక్తి కృష్ణా జిల్లావాసి, ప్రపంచ వ్యక్తి అని అంటూ దీనివల్ల ఎన్టీఆర్‌లాంటి మహానటుడు కృష్ణాజిల్లా వ్యక్తి అని చెప్పుకునే అవకాశం పోయిందని అన్నారు. ఇక్కడ ఏపి ప్రభుత్వానికి చెందిన అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న రఘురామకృష్ణంరాజు ఈ విషయంలో ఏదైనా చేయాలని కోరారు. దీనిపై రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ, తన తల్లితండ్రులు గోదావరి జిల్లావాసులైనప్పటికీ తాను పెరిగిందంతా కృష్ణా జిల్లాలోనే అన్నారు. విజయవాడలోనే తన జీవితం అంతా సాగిందని అందువల్లనే చాలామంది నీకు ఆత్మాభిమానం ఎక్కువ అని అంటారని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాను ఇక నుంచి ఎన్టీఆర్ కృష్ణా జిల్లాగా మార్చాలని కోరుతానని చెప్పారు. దీనివల్ల ఎవరికీ ఇబ్బంది ఉండదని అన్నారు.

ఈ కార్యక్రమంలో తానా మాజీ అధ్యక్షుడు కోమటి జయరాం, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, సంధ్యారాణి, నవీన్ ఎర్నేని, ప్రసాద్ గారపాటి, కిరణ్ దుగ్గిరాల, వడ్లమూడి రవిచంద్ర, లావు అంజయ్య చౌదరి, మాజీ డిజిపి ఏబీవీ వెంకటేశ్వరరావు, ప్రముఖ క్యాన్సర్ స్పెషలిస్ట్ నోరి దత్తాత్రేయుడు, తెలుగుటైమ్స్ ఎడిటర్ చెన్నూరి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## తానా మహాసభలో నేను-నా అమరావతి పుస్తకావిష్కరణ



అమెరికాలోని డెట్రాయిట్‌లో జరిగిన ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 24వ మహాసభలో అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య రాసిన నేను నా అమరావతి పుస్తకాన్ని ఆవిష్కరించారు. తానా మాజీ అధ్యక్షుడు కోమటి జయరాం, విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలకోటయ్య మాట్లాడుతూ అమెరికాలోని తానా సభలో నేను రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించడం ప్రజారాజధాని అమరావతి నాకు ఇచ్చిన గొప్ప వరం అన్నారు. అమరావతిపై రాసిన పుస్తకం అమెరికాలో ఆవిష్కరిస్తానని ఊహించలేదు. నా జన్మ ధన్యమైంది. వేల కి.మీ. ప్రయాణం చేసి మీ ముందుకు వచ్చాను. చరిత్ర లిఖించాల్సిన అవసరం ఉంది. లేకపోతే భావితరాలకు అమరావతి ఉద్యమ స్ఫూర్తి, భూములు ఇచ్చిన రైతుల గురించి తెలియదు. వారి త్యాగం నాలుగైదు మాటల్లో చెప్పేదికాదు. అదొక అద్భుతం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి ప్రసాద్ , శ్యామ్ అరబింది, అప్పసాని రాజేష్, మహాసేన రాజేష్, లక్ష్మి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ఆటలు...పాటలు, కార్యక్రమాలతో వైభవంగా సాగిన నాట్స్ సంబరాలు...



ఫ్లోరిడా రాష్ట్రం టాంపాలో ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) 8వ తెలుగు సంబరాలు జూలై 4,5,6 తేదీల్లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో సినీ నటుడు వెంకటేష్ మాట్లాడుతూ, సహన శీలురకు విజయం తప్పక లభిస్తుందని, ఎప్పుడు ఎవరికి ఏది ఇవ్వాలనేది దైవ నిర్ణయమని అన్నారు. ఈ వేడుకల్లో ఆయన లోతైన ప్రసంగం చేశారు. ఓర్పుగా ఉంటే ఒత్తిడి తొలుగుతుందని, ప్రపంచం అందంగా ఉంటుందని, అందరూ సంతోషంగా ఉంటారని వెంకటేష్ అన్నారు. చిరంజీవితో ఒక సినిమా, త్రివిక్రంతో ఒకటి, మీనాతో దృశ్యం, బాలకృష్ణతో మరొక సినిమా చేస్తామని వెంకీ అన్నారు. బాలకృష్ణ-వసుంధర దేవి దంపతులను జీవితసాఫల్య పురస్కారంతో సభల కన్వీనర్ గుత్తికొండ శ్రీనివాస్, నాట్స్ బోర్డు ఛైర్మన్ పిన్నమనేని ప్రశాంత్, అధ్యక్షుడు మందాడి శ్రీహరి, మాజీ అధ్యక్షుడు మదన్ పాములపాటిలతో పాటు నాట్స్ కార్యవర్గ సభ్యులు సత్కరించారు.

నాట్స్ సంస్థ బసవతారకం ఆసుపత్రికి భారీ విరాళం ఇచ్చింది. తన వ్యక్తిత్వాన్ని చూసుకునే తనకు పొగరని, తమను తాము అందరూ తెలుసుకుని ప్రేమించడం నేర్చుకోవాలని బాలకృష్ణ






తన ప్రసంగంలో కోరారు. థమన్ జోరైన సంగీతంతో ఈ సంబరాలకు ముగింపు పలికారు. బాలయ్య కూడా థమన్ జట్టుతో కలిసి గొంతు కలిపారు. పాటలు పాడి ప్రవాసులను అలరించారు. ఎన్టీఆర్ గ్లోబల్ లిటరేచర్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన శకపురుషుడు పుస్తకాన్ని ఆవిష్కరించారు. నందమూరి రామకృష్ణ, అట్లూరి అశ్విన్‌లు కార్యక్రమ వివరాలను వెల్లడించారు. జయసుధ, మీనా, దర్శకుడు గోపీచంద్, బండ్ల గణేష్, వివేక్ ఆత్రేయ తదితరులు నాట్స్ పురస్కారాలతో సహకరించారు. తంగిరాల సౌమ్య, గౌతు శిరీష్, వసంత కృష్ణప్రసాద్, అరవిందబాబు, రఘురామకృష్ణరాజు తదితర రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. బాపు నూతి, కొత్తా శేఖరంలు ప్రవాస తెలుగు విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేశారు.

సంబరాల చివరి రోజు పాత టీవీ సీరియల్స్ టైటిల్ సాంగ్స్ ఆలపించి స్థానిక ప్రవాస చిన్నారులు హుషారెక్కించారు. పిన్ని, మెట్టెలసవ్వడి, లేడి డిటెక్టివ్, అమృతంతో పాటు ప్రఖ్యాత వాణిజ్య ప్రకటనలు లైఫ్‌బాయ్, జండూ బాం, వికో, నిర్మా, పెప్సీ పాటలను ఆలపించి అతిథుల చేత శెభాష్ అనిపించారు. ప్రవాస యువతీయువకుల కోసం వధూవరులను వెదికేందుకు పరిచయ వేదిక ఏర్పాటు చేశారు. ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) 8వ అమెరికా తెలుగు సంబరాల్లో భాగంగా టాంపాలో రెండవ రోజు వేడుకల్లో రప్పా రప్పా సందడి నెలకొంది. నటుడు అల్లు అర్జున్ సంబరాలకు వచ్చిన అతిథులను హుషారెత్తించారు. తగ్గేదేలే నినాదంతో సభ జోరుగా సాగింది. నటి శ్రీలీల, నిర్మాత దిల్ రాజు, దర్శకుడు సుకుమార్ కుటుంబ సభ్యులు, ఫరియా అబ్దుల్లాలు కూడా పాల్గొన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్, డిప్యూటీ స్పీకర్ రఘురామరాజుల చేతుల మీదుగా పలువురికి విశేష సేవా పురస్కారాలు బహూకరించారు. జన్మభూమి అభివృద్ధికి ప్రవాసులు సహకరించాలని కోరారు. సభల సమన్వయకర్త గుత్తికొండ శ్రీనివాస్, నాట్స్ ఛైర్మన్ పిన్నమనేని ప్రశాంత్‌లను సత్కరించారు. మాజీ అధ్యక్షుడు మదన్ పాములపాటి సంస్థలో తన హయాంలో నిర్వహించిన కార్యక్రమాల గురించి వివరించారు. అధ్యక్షుడు మందాడి శ్రీహరి అందరినీ కలుపుకుంటూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. స్థానిక ప్రవాసుల సాంస్కృతిక ప్రదర్శనలు మనోహరంగా సాగాయి. నటుడు సాయికుమార్, దర్శకుడు రాఘవేంద్రరావు, రచయిత చంద్రబోస్‌లను సత్కరించారు. పోలీస్ స్టోరీ చిత్రంలో కనిపించే నాలుగో సింహం డైలాగ్‌ను సాయికుమార్ వేదికపై చెప్పగానే ప్రవాసుల కేకలు మిన్నంటాయి. తనకు, సుకుమార్‌కు పోలికలు ఉన్నాయని రాఘవేంద్రరావు చమత్కరించారు. ఆయనకు, తనకు తెల్లగడ్డం బాగా పెరిగిందని ఛలోక్తులు విసిరిన ఆయన, అడవి రాముడితో తాను, 'పుష్ప'తో సుకుమార్ ఇద్దరం అడవిని నమ్ముకుని స్టార్‌డమ్ తెచ్చుకున్నామని అన్నారు.

సంబరాల్లో భాగంగా అంతకుముందు పలు సెషన్లు ఏర్పాటు చేశారు. సంబరాల్లో అవధాని నేమాని సోమయాజులు నర్తనశాల వేదికపై అష్టావధానాన్ని నిర్వహించారు. కిభశ్రీ సమన్వయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తనికెళ్ల భరణి, రామజోగయ్య శాస్త్రి, మేడిచెర్ల మురళీ, కళ్యాణ్ చక్రవర్తి, రాయవర్గం విజయభాస్కర్ తదితరులు పాల్గొని అవధానాన్ని రక్తి కట్టించారు. రావణుడదె సంహరించె రాము రణమునన్ అనే సమస్యను కళ్యాణ్ చక్రవర్తి ఇవ్వగా అవధాని సోమయాజులు పూరించారు. డా. గురవారెడ్డి సంతోషమయ జీవనంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పాట గతి, తమకు ఎదురయ్యే సవాళ్లు, ఆలోచనా సరళి, పాట క్రమం, పాట రూపం వంటివాటిపై విశ్లేషణాత్మకంగా మాట్లాడారు. మిథునం సినిమా వెనుక ఉన్న అరుదైన అనుభవాలను భరణి సభికులతో పంచుకున్నారు. రామజోగయ్య, చంద్రబోస్, కళ్యాణ్ చక్రవతి, వీణాపాణి, వివేక్ ఆత్రేయలు ప్రసంగించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, అరవిందబాబు, ఏబీవీ వెంకటేశ్వరరావు, బాపిరాజు, కొర్సపాటి శ్రీధర్ రెడ్డి, కూచిభొట్ల ఆనంద్, గనగోని శ్రీనివాస్, జయంత్ చల్లా, కామినేని శ్రీనివాస్, కె.వి.రావు, బండ్ల గణేష్, నవీన్ ఎర్నేని, మన్నవ మోహనకృష్ణ, పాతూరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీత విభావరితో వేడుక ముగిసింది. కొండవీటి జ్యోతిర్మయి స్థానిక చిన్నారులతో కలిసి కచేరీ నిర్వహించారు. మన్నవ సుబ్బారావు, కుచిభొట్ల ఆనంద్, యడ్ల హేమాప్రసాద్, కె.వి.రావు, శశికాంత్ వల్లేపల్లి, ఐకా రవి, తాళ్లూరి రాజా, తోటకూర విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.









# సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ

సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో  బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. శ్రీ అరసకేసరి శివన్ ఆలయంలో భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించారు.బోయిన స్వరూప, పెద్ది కవిత, సరితా తులా, దీపారెడ్డి, మోతే సుమతి, గంగా స్రవంతి, సంగీత తదితర మహిళలు కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో దుర్గాదేవికి బోనాలు సమర్పించారు. మహిళలు, చిన్నారులు బోనాల పాటలకు కేరింతలు, ఉత్సాహంతో నృత్యాలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు.  ఈ వేడుకలో సుమారు 900 మంది ప్రత్యక్షంగా పాల్గొనగా, ఇంటర్నెట్ ద్వారా మరో 7 వేల మంది వీక్షించారు. తెలంగాణ జానపద గేయాలు, భక్తిగీతాలు, నృత్యప్రదర్శనలు ఉత్సవానికి విశేష ఆకర్షణగా నిలిచాయి.

సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షుడు బొమ్మారెడ్డి శ్రీనివాసులు రెడ్డి  మాట్లాడుతూ బోనాలు తెలంగాణకు ప్రత్యేకమైన సాంప్రదాయక పండుగ అని, తక్కువ సమయంలో పెద్ద ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఈ ఏడాది సమాజం సువర్ణోత్సవాలను కూడా ప్రకటించారు. స్పాన్సర్‌గా సహకరించిన వజ్ర రియల్ఎస్టేట్ వారికి అభినందనలు, వారి వ్యాపారం మరింత అభివృద్ధి కావాలని కోరుకుంటున్నామని ఉపాధ్యక్షులు కురిచేటి జ్యోతీశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు.

కార్యదర్శి పోలిశెట్టి అనిల్ కుమార్ మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సింగపూర్ తెలుగు సమాజం, అరసకేసరి దేవస్థానం సభ్యులకు, ఆహుతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. హాజరైన ప్రతి ఒక్కరికీ చిరస్మరణీయ అనుభూతి అందించడంలో సభ్యుల కృషి అమోఘమని కొనియాడారు. కోశాధికారి ప్రసాద్, ఉపకోశాధికారి ప్రదీప్, ఉపాధ్యక్షులు నాగేష్, మల్లిక్, కార్యదర్శి స్వాతి, కమిటీ సభ్యులు గోపి కిషోర్, జనార్ధన్, జితేందర్, భైరి రవి, గౌరవ ఆడిటర్లు ప్రీతి, నవత,బోయిన సమ్మయ్య తదితరులు పర్యవేక్షణకు తోడ్పడ్డారు. తెలుగు వారంతా బోనాల స్ఫూర్తితో పాల్గొని మన ఐక్యతను చాటారని నిర్వాహకులు పేర్కొన్నారు.

# వైభవంగా టీటీఏ అట్లాంటా చాప్టర్ బోనాల పండుగ

అట్లాంటా చాప్టర్ బోనాల పండుగను వైభవంగా జరుపుకున్నారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనువుగా పండుగను అందరూ కలిసి ఉత్సాహం గా చేశారు.

టీటీఏ ఫౌండర్ డా.పైల్ల మల్లారెడ్డి, ఏసీ చైర్ డా విజయ్ పాల్ రెడ్డి, ఏసీ కో చైర్ డా. మోహన్ రెడ్డి పటోళ్ల, సభ్యులు భరత్ రెడ్డి మందాడి, శ్రీని అనుగు, టీటీఏ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి మల్లిపెద్ది యొక్క నేతృత్వం మరియు సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.

బోనాలు జాతర బ్రహ్మండంగా నిర్వహించడానికి సహకరించిన టీటీఏ అట్లాంటా చాప్టర్ అధ్యక్షుడు భరత్ రెడ్డి మందాడి, స్వాతి చెన్నూరి (జాయింట్

ట్రెజరర్), ప్రభాకర్ మాడుపాటి (BOD), కార్తీక్ నిమ్మల (దీూణ), దీపికా రెడ్డి నల్ల ( మీడియా & కమ్యూనికేషన్ డైరెక్టర్), సుధీర్ కొత్త (Advocacy Director), వెంకట్ గడ్డం (కమ్యూనిటీ సర్వీస్ చైర్), మరియు RVPs దీప్తి ఏలుగురి, నిదీశ్ భాస్కరుని, త్రిలోక్ గుంటుక,

నార్ సింగ్ వటనాల ( టెక్నాలజీ & ఎడ్యుకేషన్ కో చైర్), శ్వేత నిమ్మల (విమెన్స్ కో చైర్), వాణి గడ్డం, మురళి,

రోషి, శ్రీపాల్ మరియు వాలంటీర్స్.

ఈ కార్యక్రమాన్ని అన్నివిధాల సహకరించి స్పాన్సర్ చేసిన భరత రెడ్డి మందాడి మరియు నర్సింగ రావు వంటల, ప్రభాకర్ మధుపాతి, దీపికా రెడ్డి నల్ల, త్రిలోక్ గుంటుక, నిదీశ్ భాస్కరుని కీ ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు.



# టాక్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల జాతర




తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ యునైటెడ్ కింగ్‌డమ్ (టాక్) ఆధ్వర్యంలో లండన్‌లో బోనాల జాతర వైభవంగా నిర్వహించారు. యూకే దేశంలోని నలు మూలల నుంచి సుమారు 2,000లకు పైగా ప్రవాస కుటుంబ సభ్యులు ఈ బోనాల మహెూత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా టాక్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రవాస తెలంగాణ సంఘాలు ఏర్పడి తెలంగాణ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసేందుకు కృషి చేస్తున్నాయని అన్నారు. అందుకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు కావడమే కారణమని ఆయన స్పష్టం చేశారు. స్వరాష్ట్ర కలను సాకారం చేసిన తొలి సీఎం కేసీఆర్‌ను మనం ఎల్లవేళలా కొలుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బోనాల వేడుక ఏర్పాట్లు ఎంతో గొప్పగా ఉన్నాయని నిర్వాహకులను కూర్మాచలం అభినందించారు. మన రాష్ట్ర పండగని మరింత వైభవోపేతంగా తెలంగాణలో నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బోనాల పండగ ప్రాధాన్యతల గురించి వివరించారు.


టాక్ అధ్యక్షుడు రత్నాకర్ కడుదుల, ఉపాధ్యక్షులు శుష్మణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుప్రజ పులుసు నాయకత్వంలో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఉపాధ్యక్షులు సురేష్ బుడగం, కమ్యూనిటీ ఆఫైర్స్ ఛైర్ పర్సన్ గణేష్ కుప్పాల, కార్యదర్శి శైలజా జెల్ల వ్యాఖ్యతలుగా వ్యవహరించారు. ప్రత్యేక అతిథులుగా తెలంగాణ ఫిలిమ్ డెవలప్‌మెంట్ మాజీ ఛైర్మన్, టాక్ వ్యవస్థాపకుడు అనిల్ కూర్మాచలం, యూకే తెలుగు బిజినెస్ ఛాంబర్ డైరెక్టర్ సిక్కా చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.  పార్లమెంట్ అండర్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ (మైగ్రేషన్ అండ్ సిటిజన్ షిప్) సీమా మల్హోత్రా, మాజీ ఎంపీ వీరేంద్ర శర్మ, హౌంస్లా నగర మేయర్ అమీ క్రాఫ్ట్ ముఖ్య అతిథులుగా,  కెన్సింగ్టన్ అండ్ చెల్సియా డిప్యూటీ మేయర్ ఉదయ్ ఆరేటి, ఎంపీ కంటెస్టెంట్ ఉదయ్ నాగరాజు, స్థానిక కౌన్సెలర్ ప్రభాకర్ ఖాజా, అమమీర్ గ్రేవాల్, ప్రీతమ్ గ్రేవాల్ బంధన చోప్రా అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# జూలై 24న హరి హర వీరమల్లు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమా ఈ నెల 24న రిలీజ్ కాబోతుంది. ఏ.ఎం రత్నం నిర్మించిన ఈ సినిమాను డైరెక్షన్ క్రిష్ మొదలు పెట్టాడు. ఐతే కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ నుంచి క్రిష్ బయటకు వెళ్లడంతో ఏ.ఎం రత్నం కొడుకు జ్యోతి కృష్ణ ఈ సినిమా డైరెక్ట్ చేశాడు. నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించిన వీరమల్లు సినిమాకు కీరవాణి మ్యూజిక్ నెక్స్ట్ లెవెల్ లో ఉంది. రిలీజైన ట్రైలర్ గూస్ బంప్స్ తెప్పించగా సినిమా కూడా అదే రేంజ్ లో ఉంటుందని ఫిక్స్ అయ్యారు.కు ముందే ఓ.ఎస్.టి లను రిలీజ్ చేస్తున్నారు. కీరవాణి మ్యూజిక్ తో వస్తున్న వీరమల్లు మ్యూజిక్ పరంగా కూడా వేరే లెవెల్ అనిపించేలా ఉంది. పవర్ స్టార్ కి పర్ఫెక్ట్ ఎలివేషన్స్ పడటం వల్ల సాంగ్స్, బిజిఎం కోసం రిపీట్ ఆడియన్స్ వచ్చేలా ఉన్నారు. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కి వీరమల్లు ఒక స్పెషల్ ఐ ఫీస్ట్ ఇచ్చేందుకు సిద్ధమైంది. ట్రైలర్ ముందు వరకు సినిమాపై ఎలాంటి బజ్ లేదు ఎప్పుడైతే ట్రైలర్ రిలీజైందో పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు మీద అంచనాలు రెట్టింపు అయ్యాయి. అంతేకాదు ఈ సినిమా బిజినెస్ కూడా భారీగా జరుగుతుంది. పవన్ ఇమేజ్ మీద ఆయన బాక్సాఫీస్ స్టామినా మీద నమ్మకం ఉన్న నిర్మాత ఏ.ఎం రత్నం వీరమల్లుతో పవర్ స్టార్ కి ఒక సూపర్ హిట్ ఇవ్వాలని ఫిక్స్ అయ్యారు.

సినిమా షూటింగ్ లేట్ అవ్వడమే కాదు రిలీజ్ విషయంలో కూడా వాయిదాల మీద వాయిదాలు పడటంతో ఫ్యాన్స్ గురి తప్పింది. కానీ ప్రాజెక్ట్ పై తమకున్న నమ్మకం తో పాటు సినిమా విజువల్ ట్రీట్ అందించేందుకు సిద్ధమని ప్రమోషనల్ కంటెంట్ తో రుచి చూపించారు. ముఖ్యంగా ట్రైలర్ తర్వాతనే వీరమల్లు మాస్ బ్యాటింగ్ మొదలైంది. ఇప్పటికే ఓవర్సీస్‌లో కొన్ని ప్రాంతాల్లో టికెట్ బుకింగ్స్ కూడా ప్రారంభమయ్యాయి. తాజాగా అక్కడ ఓ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ దీని రన్‌టైమ్ 2.40 గంటలుగా పేర్కొంది. దీంతో ఈ రన్‌టైమ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది ఇక ఈ సినిమాలో పవన్ సరసన నిధి అగర్వాల్ కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె అభిమానులతో చిట్‌చాట్ చేస్తూ.. ఈ సినిమాలో ఏ సన్నివేశం ఎక్కువ ఆసక్తికరంగా ఉంటుందో చెప్పారు. ఇంటర్వెల్, పోస్ట్ ఇంటర్వెల్, క్లైమాక్స్‌లోని సన్నివేశాలు మరింత ఆసక్తిగా ఉంటాయని వెల్లడించారు. దీని విడుదల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. 'హరి హర వీరమల్లు' తనకు దేవుడిచ్చిన బహుమానమని అన్నారు. తక్కువ రన్‌టైమ్ ఉన్నప్పటికీ అందులో బలమైన కంటెంట్ ఉంటుందట. ఈ





సినిమాలో పవన్ కళ్యాణ్ రాబిన్‌హుడ్ తరహాలో, మొఘలుల కాలం నాటి వీరుడిగా కనిపించనున్నారు. ధనికుల దగ్గర దోచుకుని పేదలకు పంచే పాత్రలో పవన్ కళ్యాణ్ కనిపించనున్నట్టు తెలుస్తుంది. అత్యాధునిక గ్రాఫిక్స్, భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు, చారిత్రక సెట్స్‌తో ఈ చిత్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందింది. పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం అయిన తర్వాత విడుదలవుతున్న తొలి సినిమా కావడం, పైగా ఆయనకు రాజకీయంగా పెరిగిన ఇమేజ్ ఈ సినిమాపై అంచనాలని పెంచుతుంది. మరి ఈ సినిమా ఎంత పెద్ద హిట్ అవుతుందా అని ప్రతి ఒక్కరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# కూలీ ట్రెండ్ మారిందా...?



ప్రస్తుతం సౌత్ లో భారీ హైప్ ఉన్న సినిమాగా "కూలీ" పేరు వినిపిస్తోంది. సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా కింగ్ నాగార్జున, అమీర్ ఖాన్ అలాగే ఉపేంద్ర లాంటి స్టార్స్ కలయికలో టాలెంటెడ్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన ఈ సాలిడ్ వర్క్ కోసం తమిళ్ తో పాటుగా తెలుగు ఆడియెన్స్ కూడా చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆగస్ట్ 7న తెలుగులో మేకర్స్ గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ కి సెట్ చేసినట్టుగా తెలుస్తుంది. మరి ఈ ఈవెంట్ కి సూపర్ స్టార్ సహా కింగ్ నాగ్ మరియు ఉపేంద్ర కూడా హాజరయ్యే ఛాన్స్ ఉందట. అలాగే హిందీ ప్రమోషన్స్ లో అమీర్ ఖాన్ జాయిన్ అవుతారని వినిపిస్తుంది. మొత్తానికి మాత్రం కూలీ బాబా రాక కోసం ఆసక్తి మరింత పెరుగుతూ వస్తుంది. తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ అభిమానులు కూడా 'కూలీ' కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు లోకేష్ కనగరాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ యాక్షన్ థ్రిల్లర్ చిత్రంలో భారీ క్యాస్టింగ్ నటిస్తుండటంతో ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని అభిమానులు ఆతృతగా వెయిట్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో ఓ మాస్ స్పెషల్ సాంగ్ కూడా ఉందని.. అందులో పూజా హెగ్డే నటిస్తుందని చిత్ర యూనిట్ గతంలో వెల్లడించింది. తాజాగా ఈ స్పెషల్ సాంగ్‌కు సంబంధించిన అనౌన్స్‌మెంట్ ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేశారు. 'మోనిక..' అంటూ సాగే ఈ స్పెషల్ సాంగ్ ఆకట్టుకుంటుందని అంటున్నారు. ఈ సాంగ్‌లో పూజా హెగ్డే అదిరిపోయే డ్యాన్స్ స్టెప్పులు వేస్తున్నట్లు ఈ ప్రోమో చూస్తే అర్థం అవుతుంది. అటు అనిరుధ్ ఈ సాంగ్‌ను క్యాచీ ట్యూన్స్‌తో కంపోజ్ చేసినట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాలో ఉపేంద్ర, అక్కినేని నాగార్జున, సౌభిన్ షాహిర్, శ్రుతి హాసన్, అమీర్ ఖాన్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. సన్ పిక్చర్స్ ప్రొడ్యూస్ చేస్తున్న ఈ సినిమాను ఆగస్టు 14న గ్రాండ్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.

# ఏఎస్‌బీఎల్ మరో ప్రీమియం రెసిడెన్షియల్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టు 'బ్రాడ్‌వే'






హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో తమదైన బ్రాండ్ క్రియేట్ చేసుకొని ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను నిర్మిస్తూ అందరి మన్ననలను పొందుతూ దూసుకెళుతున్న ఏ ఎస్ బి ఎల్ (ASBL) మరో అద్భుతమైన ప్రీమియం రెసిడెన్షియల్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ ASBL బ్రాడ్ వే ను ప్రారంభించింది. వెస్ట్ హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఐదు ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్ట్ ప్రతిష్టాత్మకమైన రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) ఆమోదాన్ని కూడా పొందింది. ఇందులో జి ప్లస్ 50 అంతస్తులతో మూడు టవర్లు, 2035 నుండి 2650 చదరపు అడుగుల వరకు విస్తీర్ణంలోని 885 విలాసవంతమైన 3 బెడ్ రూం ఫ్లాట్‌లు ఉంటాయి.

ఇవి డిసెంబర్ 2029 నాటికి పూర్తయి కొనుగోలుదారులకు అప్పగించనున్నారు. అత్యాధునిక సదుపాయా లతో నిర్మిస్తున్న ఈ వెంచర్‌లో ఒక్కో ఫ్లాటు కనీస ధర రూ. 2.5 కోట్ల వరకు ఉంటుందని కంపెనీ తెలిపింది. ఏ ఎస్ బి ఎల్ యొక్క కొత్త ప్రాజెక్టు న్యూయార్క్ లోని మాన్‌హట్టన్ నుండి ప్రేరణ పొందినప్పటికీ, భారతీయ కుటుంబాల యొక్క వివిధ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్ట్ ను రూపొందించారు.

భవిష్యత్ తరాలను ఆకట్టుకునే రీతిలో గృహాలను అందిస్తుంది.

**ఏఎస్‌బీఎల్ సీఈఓ అజితేష్ కొరుపోలు మాటల్లో:**

రాబోయే ప్రాజెక్ట్ గురించి ఏఎస్బీఎల్ వ్యవస్థాపకుడు, సీఈఓ అజితేష్ కొరుపోలు మాట్లాడుతూ 2015 నుండి, ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన కన్సల్టింగ్ సంస్థ అయిన మెర్సర్, హైదరాబాద్‌ను భారతదేశంలో అత్యున్నత నివాస నగరంగా ఆరుసార్లు స్థిరమైన ర్యాంక్ ఇచ్చింది. ఈ మహోన్నత నగరం అనేక సంవత్సరాలుగా అందిస్తున్న ప్రశాంతత, భద్రత, విశ్వవ్యాప్త దృక్పథం, స్వేచ్ఛ మరియు జీవన నాణ్యత గురించి ఇది ఎంతో చెబుతుంది. ఏఎస్బీఎల్ బ్రాడ్‌వేతో, మేము నగరం యొక్క సామర్థ్యాన్ని మరింతగా బయటకు తీసుకురావాలని, ముఖ్యంగా పశ్చిమ హైదరాబాద్ ప్రాంతంలో ఈ సామర్థ్యం వెలుపలికి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. అద్భుతమైన మౌలిక సదుపాయాలు , ప్రముఖ ఆసుపత్రులు, పాఠశాలలు , ప్రధాన వ్యాపార కేంద్రాలతో కూడిన ప్రదేశం, పశ్చిమ హైదరాబాద్. ఇది గృహ కొనుగోలుదారులకు ఆదర్శవంతమైన ఎంపికగా మారింది. సంక్షిప్తంగా, బ్రాడ్‌వే అనేది అపరిమిత జీవన అనుభవాలు , సౌకర్యం మరియు విలాసాన్ని కోరుకునే వారి కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన కమ్యూనిటీ" అని అన్నారు.



**ASBL బ్రాడ్ వే లో ఎన్నో సదుపాయాలు :**

ఈ ప్రాజెక్టులో కొనుగోలుదారులకోసం అద్భుతమైన సదుపాయాలను కలిగించారు.

ఫిట్ నెస్ సౌకర్యాలు కస్టమర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేశారు. వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేశారు.

- పికెల్ బాల్, బ్యాడ్మింటన్, క్రికెట్, బాస్కెట్ బాల్ ఆటలకు అనువుగా స్థలాలను ఏర్పాటు చేశారు.
- జిమ్ సౌకర్యం కూడా ఉంది.
- 52,000 స్క్వేర్ ఫీట్ క్లబ్ హౌస్ ఏర్పాటు చేశారు.
- అర్బన్ కారిడార్ 55,000 స్క్వేర్ ఫీట్‌లలో ఉంటుంది. లి చిన్నారులకోసం ప్రత్యేక సదుపాయాలను కల్పించారు. క్రెచ్, ఇండోర్ కిడ్స్ ప్లే ఏరియా, ఔట్ డోర్ కిడ్స్ ప్లే ఏరియా, కిడ్స్ పూల్,
- సూపర్ మార్కెట్, సెలూన్, ఇవి ఛార్జింగ్, సేఫ్టీ లాకర్ సౌకర్యాలను ఏర్పాటు చేశారు.
- బిగ్ లివింగ్ రూమ్, సోషియల్ గ్యాదరింగ్ స్పేస్, లి బాంక్వెట్ హాల్, కో వర్కింగ్ స్పేస్, లాంజ్ వంటి సౌకర్యాలను ఇందులో కల్పించారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలకోసం కంపెనీ వెబ్ సైట్‌ను చూడండి.

https://www.asbl.in/broadway



# ONLY 2 MINUTES FROM BALANAGAR METRO STATION

ASBL LANDMARK
The Great Upgrade

Stay ahead of the traffic with effortless connectivity across the city

₹2.4 Cr
ONWARDS

## Nearby Hospitals

- Landmark Hospital
- Aster Prime Hospital
- Rainbow Children's Hospital
- Yashoda Hospital
- KIMS Hospital
- and many more




5+ Schools

8+ IT Parks

11+ Entertainment Zones

| 1 min from | 2 mins from | 20 mins from | 50 mins from |
|---|---|---|---|
| Lakeshore Mall | Balanagar Metro Station | Hitech City | Airport |

TG RERA: P02200008770 | Building Permit No: 2827/GHMC/KPL/2024-BP

080 452 48944
asbl.in/landmark


DIFFERENT ZONES FOR
DIFFERENT NEEDS
52000 sq. ft. of indoor amenities
& even more outdoors
ASBL
LANDMARK
The Great Upgrade
Sports Zone
For the fitness enthusiast in you, we offer multiple fitness studios, including yoga, Zumba, calisthenics, and more.
Tranquil Zone
Discover peace and serenity at our temple, which is accompanied by a cultural worksho space to celebrate traditional art forms.
Kids Zone
Where they grow as they play with a Panchatantra-themed play area that's fully padded for extra safety & more features
Practical Luxury Zone
Convenience at your doorstep, featuring a co-working space, a clinic with physiotherapy, a laundry room, and more.
Scan this QR to enjoy the great upgrade!
₹2.4 Cr
ONWARDS
080 452 48944
asbl.in/landmark
TG RERA: P02200008770